www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 190, మంగళవారం 11-8-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

**కుంటుపడిన గూడెం అభివృద్ధిని గాడిలో పెట్టింది సిపిఐనే**



3 లో..

**ఉవ్వెత్తున జైల్ భరో.. స్తంభించిన ట్రాఫిక్**



5వ పేజీల్లో



# విద్యార్థుల గర్జన..

# జడుసుకున్న ఝార్ఖండ్!

## రగిలిన ఉద్యమ జ్వాల ముందు తుస్సుమన్న జలఫిరంగులు

- ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రిలిమినరీ పరీక్షలో అవకతవకలు
- వెల్లువెత్తిన నిరసనలు
- అసెంబ్లీ ముట్టడికి విద్యార్థుల ర్యాలీ..
- ఝార్ఖండ్‌లో తీవ్ర ఉద్రిక్తత

రాంచీ : నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలతో కొన్నిరోజుల క్రితం దేశ రాజధాని దిల్లీ ఉద్రిక్తంగా మారగా.. ఇప్పుడు ఝార్ఖండ్‌లో అదే పరిస్థితి కనిపిస్తోంది. ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రిలిమినరీ పరీక్షలో అవకతవకలు చోటు చేసుకోవడంతో.. నియామక పరీక్షల్లో సంస్కరణలు తీసుకురావాలని మిగతా 2లో..



## సాగర్‌లో ఘనంగా ముగిసిన

# వరుణయాగం

**కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు,మంత్రులు**

**వేకువజామునే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉత్తమ్ దంపతులు**



నల్లగొండ ,ఆగస్టు 10: దేశ, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్ వద్ద కృష్ణా నది ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం సోమవారం ప్రశాంతంగా ముగిసింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 108 మంది ఋత్వికులు,11 హోమ గుండాల ద్వారా అర్చకుల ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున 4.05 గంటలకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా వరుణ యాగం ప్రారంభమైంది. గోపూజతో ప్రారంభమైన యాగంలో యాగ ప్రదక్షిణ, పుణ్యాహవచనం, అంకురార్పణం, ఋష్యశృంగ పూజ తదితర కార్యక్రమాలను వేదమంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. చతుర్విధ పారాయణంతో సాగిన యాగం సాయంత్రం 3.24 గంటలకు పూర్ణాహుతితో ముగిసింది. యాగం పూర్ణాహుతి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మిగతా 2లో..

## పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేం

**తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం మరోసారి మొండిచేయి**

**రాజ్యసభలో రేణుకాచౌదరి ప్రశ్నకు కేంద్రం సమాధానం**

న్యూఢిల్లీ,ఆగస్ట్10 : కేంద్రంలోని మోడీ సర్కార్ తెలంగాణకు మరోసారి మొండిచేయి చూపింది. తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వలేమని చెప్పింది. ఆ ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇచ్చే ప్రతిపాదన మిగతా 2లో..





**పీఎం ఏక్తా మాల్ టెండర్లలో**

## భారీ కుంభకోణం

- టెండర్లు రద్దు చేసి, స్వతంత్ర విచారణ జరిపించాలి
- ప్రైవేటు డెవలపర్‌కు దోచి పెడుతున్న సీఎం రేవంత్ రెడ్డి
- కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌కు కేటీఆర్ లేఖ

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని రాయదుర్గ్‌లో ప్రతిపాదించిన పీఎం ఏక్తా (యూనిటీ) మాల్ టెండర్లలో తీవ్రమైన ఆర్థిక అక్రమాలు, భారీ కుంభకోణం జరిగిందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. యూనిటీ మాల్ మిగతా 2లో..

## భూభారతితో రైతులకు భరోసా

**మనిషికి 'ఆధార్' వలె రైతులకు 'భూధార్'**



- రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి కార్డులు అందిస్తాం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భాటాలే తప్ప చేసింది శూన్యం
- హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి పొంగులేటి

హనుమకొండ :రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే వాటికి ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ. 600 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరం లోపు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి సహకారంతో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక భద్రత, భరోసా కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.రైతన్నల దీవెనలతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అన్నదాతను రాజు చేయడమే తమ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గడిచిన రెండున్నరేండ్లలో వేల కోట్లు రైతన్నల కోసం ఖర్చు చేశామని, కనీవినీ ఎరగని విధంగా పంటలు మిగతా 2లో..



## ప్రియాంక హంతకులను పట్టి శిక్షించాలి

**గర్జించిన గద్వాల జిల్లా**

- న్యాయం కోసం పిడికిలెత్తిన పాలమూరు
- అశ్రునయనాలతో అంత్యక్రియలు పూర్తి
- మంత్రి జూపల్లి పరామర్శ, మంత్రి దామోదర సంతాపం

డాక్టర్ ప్రియాంక మృతి ఘటనపై పాలమూరు జిల్లా వ్యాప్తంగా ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంది. సోమవారం సాయంత్రం ఏక్లాస్‌పురంలో అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థుల రోదనలతో గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. ప్రియాంకకు న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజలు పెద్ద ఎత్తున నినదించారు. ఘటన నేపథ్యంలో మంత్రి వాకిటి శ్రీహరి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రియాంక మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు 2 లో..

జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ప్రియాంక మృతదేహాన్ని పరిశీలిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి.. చిత్రంలో ఇతర కాంగ్రెస్ నేతలు →



**40 ఏళ్ల తర్వాత..**

## అజ్ఞాతం వీడిన సమత

- రూ.20 లక్షల చెక్కు అందజేసిన డీజీపీ సీవీ ఆనంద్
- గణపతి దంపతులకు లొంగిపోవాలంటూ పిలుపు
- పునరావాస విధానంతో పెరుగుతున్న మావోయిస్టుల లొంగుబాట్లు

ములుగు :తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానాలు మావోయిస్టుల లొంగుబాట్లకు దోహదపడుతున్నాయని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా





## టూరిజం స్పాట్‌గా ఇక కర్రెగుట్టలు

- మావోయిస్టు స్థావరం నుంచి పర్యాటక కేంద్రంగా రూపాంతరం
- 50 ఏళ్ల తర్వాత శాంతి.. అభివృద్ధికి శ్రీకారం
- మావోయిస్టుల లొంగుబాటుకు పునరావాస చర్యలు
- మావోయిస్టు కంచుకోటలో డీజీపీ సీవీ ఆనంద్ పర్యటన
- రహదారి పనుల పరిశీలన
- సీఆర్పీఎఫ్ సేవలకు డీజీపీ అభినందనలు

ములుగు :ఒకప్పుడు మావోయిస్టుల కార్యకలాపాలకు ప్రధాన కేం ద్రంగా ఉన్న తెలంగాణఛత్తీస్‌గఢ్‌ఒడిశా సరిహద్దులోని కర్రెగుట్టలో ఇప్పుడు శాంతి నెలకొనడంతో అభివృద్ధి, పర్యాటక మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. సోమవారం కర్రెగుట్టను సందర్శించిన డీజీపీ సీవీ ఆనంద్.. మారుమూల అటవీ ప్రాంతంలో కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, శాంతికి ప్రతీకగా తెల్ల పావు రాలను ఎగురవేశారు. పోలీస్, సీఆర్పీఎఫ్, అటవీ, రెవెన్యూ, పర్యాటక శాఖల కు చెందిన ఉన్నతాధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీ డియాతో మాట్లాడిన డీజీపీ.. తెలంగాణ పోలీస్, గ్రేహౌండ్స్, స్పెషల్ పోలీస్ బలగాలు, సీఆర్పీఎఫ్, కోబ్రా దళాలు, ఛత్తీస్‌గఢ్ మిగతా 2లో..

**కులగణన విజయవంతం కావాలంటే**

## కులాల జాబితా తప్పనిసరి



**దేశవ్యాప్తంగా కులగణనపై విస్తృత ప్రచారం అవసరం: రాహుల్ గాంధీ**

న్యూఢిల్లీ :దేశవ్యాప్తంగా చేపట్టనున్న కులగణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, కులగణన ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కులగణన సక్రమంగా జరిగితేనే సామాజిక న్యాయం, సమాన అవ కాశాలు, జనాభా ఆధారిత ప్రాతినిధ్యం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఇదే అంశంపై అనిల్ జైహింద్ ఆధ్వర్యంలో జరిగిన నాఃఅ సమావేశంలో దేశవ్యాప్తంగా చేపట్టనున్న కులగణన ప్రక్రియపై విస్తృతంగా చర్చ జరిగింది.ప్రస్తుతం కులగణన ఫార్మాట్‌లో ముందుగా నిర్ణయించిన కులాల జాబితా లేకుండా, కేవలం కులం పేరును నమోదు చేసే విధానం ఉంటే అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సమావేశంలో అభిప్రాయపడ్డారు. కులాల పేర్లను ఓపెన్-ఎండెడ్‌గా నమోదు చేయడం వల్ల ఒకే కులానికి వేర్వేరు పేర్లు, స్పెల్లింగ్‌లు లేదా స్థానిక పేర్లతో నమోదయ్యే అవకాశం ఉండటంతో, తుది గణాంకాల ఖచ్చితత్వం దెబ్బ తినే ప్రమాదం ఉందని మిగతా 2లో..

**హర్మూజ్‌లో చమురు ట్యాంకర్‌పై**

## ఇరాన్ క్షిపణి దాడి

**ఘటనలో పక్కనే ఉన్న మరో చమురు నౌక కూడా స్వల్పంగా ధ్వంసం**



టెహ్రాన్ :హర్మూజ్‌లో మరోసారి తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. ఈ జల సంధిలో చమురు ట్యాంకర్‌పై ఇరాన్ క్షిపణులతో దాడులు చేసింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దాడుల్లో పక్కనే ఉన్న మరో చమురు నౌక కూడా స్వల్పంగా దెబ్బతిన్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఇవి ఏ దేశానికి చెందిన ట్యాంకర్లు, సిబ్బంది ప్రాణాలతో ఉన్నారా లేదా అనే వివరాలు తెలియాల్సి ఉంది. మిగతా 2లో..

## కాలువలో కొట్టుకుపోయిన వ్యాన్..

- ఘటనలో తొమ్మిది మంది మృతి
- ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు
- మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలో విషాదం

2 లో..

**ట్రైబ్యునళ్ల సంస్కరణల బిల్లుకు**

## లోక్‌సభ ఆమోదం

www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
Follow :
@bhadradrinews
మంగళవారం
11 ఆగస్టు 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం,
భద్రాద్రి కొత్తగూడెం

## పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేం

- కేంద్రం మరోసారి తెలంగాణకు మొండిచేయి
- రాజ్యసభలో రేణుకాచౌదరి ప్రశ్నకు కేంద్రం సమాధానం

ప్రస్తుతం తమ పరిశీలనలో లేదని తేల్చిచెప్పింది. ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ అప్రైజల్‌ను ప్రస్తుతం చేపట్టలేమని.. కృష్ణా జలాల వినియోగం, అంతర్రాష్ట్ర అంశాలు ట్రెబ్యునల్ పరిధిలో ఉందని స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో రావాలంటూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ డీపీఆర్‌ను కేంద్రం తిరిగిన వెనక్కి పంపింది. ప్రాజెక్టుకు కేంద్ర సాయం విషయంలోనూ తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది. ప్రస్తుతం జరుగుతోన్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి రాజ్యసభలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ జాతీయ హోదా గురించి ప్రశ్నించారు. ఈ క్రమంలో ఎంపీ రేణుకా చౌదరి ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇచ్చే ప్రతిపాదన ప్రస్తుతం కేంద్రం పరిశీలనలో లేదని స్పష్టం చేశారు. కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ 2 పరిధిలో అంతర్రాష్ట్ర అంశాలు ఉండటంతో టెక్నో-ఎకనామిక్ అప్రైజల్ సాధ్యం కాదని, సమగ్ర ప్రణాళికతో డీపీఆర్‌ను మళ్లీ సమర్పించాలని సూచించారు. ప్రాజెక్టుకు సాయం విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించారు. అంతేకాకుండా, ప్రాజెక్టుకు కేంద్ర నిధుల సాయం అందించే విషయంలోనూ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది. జాతీయ ప్రాజెక్టు హోదా అనేది ప్రధానంగా జాతీయ ప్రాధాన్యం, అంతర్రాష్ట్ర లేదా అంతర్జాతీయ జల వివాదాలు లేకపోవడం , గణనీయమైన సాగునీటి
సామర్థ్యం ఆధారంగా నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారమే ఇస్తామని కేంద్రం పునరుద్ఘాటించింది. కృష్ణా జలాలపై క్లియరెన్సులు, ట్రిబ్యునల్ పరిధిలోని అంశాలు తేలితే తప్ప ఈ ప్రాజెక్టు హోదాపై తదుపరి నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాదని కేంద్రం తేల్చిచెప్పింది.



# సాగర్‌లో ఘనంగా ముగిసిన వరుణయాగం

రేవంత్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులకు పూర్ణకుంభంతో,మేళతాళాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం దంపతులు యాగశాలలో ప్రత్యేక పూజల్లో పాల్గొని పూర్ణాహుతి నిర్వహించారు. ముఖ్యమంత్రి సాగర్‌కు చేరుకున్న సందర్భంగా బీసీ సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, పలువురు ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, ఆలేరు, భువనగిరి, తుంగతుర్తి, మిర్యాలగూడ, దేవరకొండ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కార్పొరేషన్, మున్సిపల్ ఛైర్మన్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మిర్యాలగూడ ఆర్డీఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు, దేవస్థాన అధికారులు తదితరులు వరుణ యాగంలో పాల్గొన్నారు.

# ట్రైబ్యునళ్ల సంస్కరణల బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ:
ట్రైబ్యునళ్ల నియామక ప్రక్రియను బలోపేతం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన "ట్రైబ్యునళ్ల సంస్కరణల బిల్లు-2026"కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. సోమవారం సభలో వివిధ అంశాలపై విపక్ష ఎంపీల నినాదాల మధ్య ఎలాంటి చర్చ లేకుండానే ఈ బిల్లు మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ట్రైబ్యునళ్ల నియామకాల్లో పారదర్శకత, స్వతంత్రత, ఏకరూపతను తీసుకురావడంతో పాటు వాటి పనితీరులో సమర్థతను పెంచడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం పేర్కొంది. ఈ బిల్లు చట్టంగా మారితే దేశంలో "నేషనల్ ట్రైబ్యునల్స్ కమిషన్" ఏర్పాటవుతుంది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లేదా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నేతృత్వం వహించే ఈ కమిషన్‌లో ఛైర్‌పర్సన్‌తో పాటు ఇద్దరు న్యాయ, ఇద్దరు సాంకేతిక రంగ నిపుణులు సభ్యులుగా ఉంటారు. ఈ కొత్త చట్టం ద్వారా ట్రైబ్యునళ్ల నియామకాలు, అర్హతలు, పదవీకాలం, వేతనాలు, సభ్యుల తొలగింపు తదితర అంశాలపై స్పష్టమైన నిబంధనలు అమల్లోకి రానున్నాయి. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ బిల్లు తీసుకువచ్చినట్లు కేంద్రం వెల్లడించింది. కాగా, ఈ బిల్లు అమల్లోకి వస్తే ప్రస్తుతం ఉన్న 2021 నాటి ట్రైబ్యునళ్ల సంస్కరణల చట్టం రద్దవుతుంది.

# 40 ఏళ్ల తర్వాత.. అజ్ఞాతం వీడిన సమత

మావోయిస్టు ఉద్యమంలో కొనసాగిన సీపీఐ (మావోయిస్టు) సీనియర్ నాయకురాలు కాకర్ల సమత అలియాస్ మాధవి, షకీలా, దుర్గ సోమవారం తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా ఆమెకు పునరావాస పథకం కింద రూ.20 లక్షల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కును డీజీపీ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన డీజీపీ, కేంద్ర ప్రభుత్వంతో కలిసి వ్యూహాత్మకంగా చేపట్టిన చర్యలతో ఒకప్పుడు మావోయిస్టుల కంచుకోటలుగా ఉన్న ప్రాంతాల్లో వారి ప్రభావం గణనీయంగా తగ్గిందన్నారు. ఎన్‌కౌంటర్లలో పలువురు మృతి చెందగా, ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానాలను విశ్వసించి పెద్ద సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతున్నారని తెలిపారు. సమత 1985లో విశాఖపట్నం ప్రాంతంలో మావోయిస్టు ఉద్యమ ప్రభావంతో అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లినట్లు వెల్లడించారు. అనంతరం హైదరాబాద్ కమిటీ, నల్లమల, ఉత్తరప్రదేశ్ ఏరియా కమిటీ, గుజరాత్ గోల్డెన్ కారిడార్ కమిటీ, మహారాష్ట్ర ఏరియా కమిటీ, కర్ణాటక?మహారాష్ట్ర ప్రత్యేక జోనల్ కమిటీల్లో వివిధ బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు. సాయుధ కార్యకలాపాలతో పాటు పార్టీ సిద్ధాంతపరమైన పత్రాల రూపకల్పన, సెంట్రల్ కమిటీ తీర్మానాల డాక్యుమెంటేషన్, అనువాదాలు, మహిళా సమస్యలపై రచనలు, క్యాడర్‌కు శిక్షణ వంటి బాధ్యతలు కూడా సమత నిర్వహించినట్లు చెప్పారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతికి సెంట్రల్ కమిటీ స్టాఫ్ సభ్యురాలిగా పనిచేసినట్లు వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టులను పూర్తిగా జనజీవన స్రవంతిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని డీజీపీ తెలిపారు. ఆర్థిక సాయం, ఆరోగ్య రక్షణ కార్డులు, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ గౌరవప్రదమైన జీవితం గడిపేలా ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. పునరావాస విధానం కింద ఇప్పటికే 23 మంది లొంగిపోయిన మావోయిస్టులకు దాదాపు రూ.2 కోట్ల వరకు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. పార్టీలో వారి హోదాతో సంబంధం లేకుండా సాధారణ జీవితంలో స్థిరపడేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని చెప్పారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి గణపతి, ఆయన భార్యతో పాటు ఇంకా అండర్‌గ్రౌండ్‌లో ఉన్న నాయకత్వం హింసను వీడి లొంగిపోవాలని డీజీపీ మరోసారి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌కు బదులుగా ములుగులో కార్యక్రమం నిర్వహించడం వెనుక కారణాన్ని వివరిస్తూ, తెలంగాణ?ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని ఈ ప్రాంతం ఒకప్పుడు మావోయిస్టుల ప్రధాన కారిడార్‌గా ఉండేదన్నారు. లొంగిపోయిన క్యాడర్‌తో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, పునరావాసంలో ఎదురవుతున్న ఇబ్బందులు, కేసుల అంశాలను తెలుసుకున్నామని, అవసరమైతే కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలతో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ కార్తికేయ, రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా, ఇంటెలిజెన్స్ ఎస్పీ సింధు శర్మ, ములుగు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్, ఏఎస్పీ మనన్ భట్, ఎస్ఐబీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో రైతులకు భరోసా

పండించామని ఆయన తెలిపారు. గతంలో సేకరించిన ధాన్యాన్ని స్టోర్ చేసే కెపాసిటీ లేకపోయినా.. చివరి గింజ వరకు కొంటామన్న ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని గుర్తుచేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరులో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రైతులకు సంకెళ్లు వేసి, వరి వేస్తే ఉరి అన్న బీఆర్ఎస్ నాయకులు.. నేడు ధాన్యం కొనుగోళ్లపై రాజకీయం చేస్తూ పాదయాత్రలతో తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదని, పదే పదే ఈ మాట చెప్పడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదని.. పదేండ్లు రాష్ట్రాన్ని దోచుకున్న వారే నేడు గోబెల్స్ ప్రచారాలు చేస్తూ ఎద్దేవా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పిల్లలకు వివాదాలు లేని ఆస్తి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి..భూభారతి ద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూముల రీ-సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. మూడు, నాలుగు విడతల్లో వ్యవసాయ భూములతో పాటు మిగతా ఆస్తులను కూడా మ్యాపులతో సహా అందజేస్తామని, గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి'ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు. ఎలాంటి స్వార్థం లేకుండా రైతుల కోసం పనిచేస్తున్నామని పేర్కొన్న ఆయన.. ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీరు తక్కువగా వినియోగించే పంటలనే సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయానికి శంకుస్థాపన మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నూతన భవనాన్ని మంత్రులు కలిసి ప్రారంభించడం జరిగింది. హుజూరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సహచర మంత్రులు ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పేయి,ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.

# కులగణన విజయవంతం కావాలంటే కులాల జాబితా తప్పనిసరి

### దేశవ్యాప్తంగా కులగణనపై విస్తృత ప్రచారం అవసరం: రాహుల్ గాంధీ

నేతలు పేర్కొన్నారు. కులగణనలో కులాల వివరాలు ఖచ్చితంగా నమోదుకావాలంటే రాష్ట్రాల వారీగా గుర్తింపు పొందిన కులాల జాబితాలను పరిగణనలోకి తీసుకోవాలని, అవసరమైన చోట కులాల కోడ్‌లు లేదా ప్రామాణిక వర్గీకరణ విధానాన్ని ఏర్పాటు చేయాలని సమావేశంలో సూచించారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా నిర్వహించే కులగణన ఆశించిన ఫలితాలను ఇవ్వకపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**తెలంగాణ తరహాలో పెండింగ్ కులాల చేర్పునకు విజ్ఞప్తి**

ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి. హనుమంతరావు ఆధ్వర్యంలో సామాజిక న్యాయం, సాధికారత శాఖకు సంబంధించిన అధికారులను కలిసి తెలంగాణలో గతంలో చేపట్టిన చర్యలను ప్రస్తావించారు. నేషనల్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ డైరెక్టర్ గౌరవ్ సింగ్‌ను కలిసి, తెలంగాణలో గుర్తింపు ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న సుమారు 40 కులాలను కేంద్ర స్థాయిలో సంబంధిత జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం సమర్పించారు. దేశవ్యాప్తంగా కులగణన నిర్వహిస్తున్న నేపథ్యంలో, అర్హత కలిగిన ఏ కులం కూడా అధికారిక గణనలో నమోదు కాకుండా మిగిలిపోకూడదని, పెండింగ్‌లో ఉన్న కులాల అంశాన్ని కూడా తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో వి. హనుమంతరావు, ఈ సమావేశంలో వి. హనుమంతరావు, లక్ష్మణ్ యాదవ్, రుద్ర సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కులగణన కేవలం జనాభా లెక్కల ప్రక్రియగా కాకుండా, దేశంలోని వివిధ సామాజిక వర్గాల వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునేందుకు, వారికి తగిన ప్రాతినిధ్యం మరియు సంక్షేమ విధానాలను రూపొందించేందుకు కీలకమైన సాధనంగా ఉండాలని సమావేశంలో నేతలు పేర్కొన్నారు.

# కాలువలో కొట్టుకుపోయిన వ్యాన్..

బోపాల్:మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలో
విషాదం చోటుచేసుకుంది. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువను దాటుతున్న క్రమంలో ఓ వ్యాన్ నీటిలో కొట్టుకుపోయింది. ఈ ఘటనలో బాలిక సహా తొమ్మిది మంది మృతి చెందారు. మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. మొత్తం 11 మంది ప్రయాణికులతో ఓ వ్యాన్ సాత్వస్ నుంచి కాడ్లావడ్‌కు బయల్దేరింది. మార్గమధ్యంలో సారంగ్‌పుర్ పట్టణ సమీపంలో కాలువ భారీ వర్షాల కారణంగా ఉప్పొంగి ప్రవహిస్తోంది. అయినప్పటికీ.. వ్యాన్ డ్రైవర్ దానిని దాటేందుకు యత్నించాడు. ఈ క్రమంలోనే ప్రవాహ ఉధృతికి వాహనం నీటిలో కొట్టుకుపోయింది. ఈ ఘటనలో తొమ్మిది మంది మృతి చెందారు. మరో ఇద్దరు ఈదుకుంటూ సురక్షిత ప్రాంతానికి చేరుకున్నారు. మృతులను దేవాస్ ప్రాంతానికి చెందినవారిగా గుర్తించారు. కాలువలో ప్రవాహం అధికంగా ఉందని, ముందుకు వెళ్లొద్దని గ్రామస్థులు అంతకుముందే వ్యాన్ డ్రైవర్‌ను హెచ్చరించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# విద్యార్థుల గర్జన.. జడుసుకున్న ఝార్ఖండ్!

డిమాండ్ చేస్తూ.. అక్కడి విద్యార్థులు ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. తాజాగా వారు రాష్ట్ర శాసన సభను ముట్టడించేందుకు యత్నించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బారికేడ్లను తోసుకుంటూ విద్యార్థులు ర్యాలీ కొనసాగించారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు జల ఫిరంగులను ప్రయోగించారు. విద్యార్థి నేత దేవేంద్రనాథ్ మహతో నేతృత్వంలో కొనసాగుతున్న ఈ నిరసనల్లో పాల్గొనడానికి వేలమంది విద్యార్థులు, ఉద్యోగార్థులు రాంచీకి చేరుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అసెంబ్లీ వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. మరోవైపు నిరసనల్లో భాగంగా ఆరుగురు విద్యార్థుల నిరాహార దీక్ష కొనసాగుతోంది. ప్రిలిమినరీ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు చెందిన ముగ్గురు సభ్యులు ఆదివారం తమ పదవులకు రాజీనామా చేశారు. వీరిని సీఐడీ అధికారులు ఆగస్టు 10 నుంచి విచారించనున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో 19 మందిని అరెస్టు



చేసిన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇదిలా ఉంటే, ఆందోళనకారులతో చర్చలు జరిపిన ప్రభుత్వం.. వారి డిమాండ్లలో అనేక అంశాలపై సానుకూలంగా స్పందించింది. కానీ, కేసు విచారణను సీబీఐకు అప్పగించాలన్న డిమాండ్‌పై స్పష్టత ఇవ్వకపోవడంతో తమ నిరసన కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు.

# హర్మూజ్‌లో చమురు ట్యాంకర్‌పై ఇరాన్ క్షిపణి దాడి..

హర్మూజ్‌లోని జల మార్గాలపై ఒమన్‌తో అమెరికా చర్చలు జరుపుతున్న వేళ ఈ దాడులు జరగడం గమనార్హం. మరోవైపు దక్షిణ ఇరాన్ గగనతలంలో చక్కర్లు కొడుతున్న అగ్రరాజ్య ఎంక్యూ-9 డ్రోన్‌ను ఐఆర్‌జీసీ దళాలు కూల్చివేశాయని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా.. సౌదీ అరేబియా-హూతీల మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి సౌదీ సైనికులే లక్ష్యంగా ఓడరేవుపై జరిపిన దాడుల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇక, అరామ్‌కోకు చెందిన జాజన్ రిఫైనరీపైనా హూతీలు క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డారు. ఈ ఘటన కారణంగా చమురుశుద్ధి కేంద్రం వద్ద భారీగా మంటలు చెలరేగాయి. దీంతో రిఫైనరీని తాత్కాలికంగా మూసివేశారు. ఈ ఘటనలో ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. కాగా.. ఇటీవల పాకిస్థాన్, తుర్కియే, సౌదీ అరేబియా 'మక్కా ఒప్పందం' కుదుర్చుకున్న విషయం తెలిసిందే. దీని ప్రకారం ఏ ఒక్కదానిపై దాడి జరిగినా.. దాన్ని మిగిలిన రెండు దేశాలపైనా దాడిగా పరిగణించి కలిసికట్టుగా ఎదురు తిరుగుతాయి. ఈ డీల్ కుదుర్చుకున్న కొన్ని రోజుల్లోనే హూతీలు సౌదీపై దాడులు చేయడం గమనార్హం. దీంతో ఇప్పుడు పరిస్థితులు ఏ మలుపు తిరుగుతాయన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

# టూరిజం స్పాట్‌గా ఇక కర్రెగుట్టలు

పోలీసుల సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్ల వల్ల ఈ ప్రాంతంలో మావోయిస్టుల కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. ఆపరేషన్ కగార్ సమయంలో దాదాపు 700 మంది మావోయిస్టులు లొంగిపోయారని, పలువురు కీలక నేతలు ఎన్‌కౌంటర్లలో మృతి చెందగా.. మరికొందరు జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చారని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం కొద్దిమంది కేంద్ర కమిటీ స్థాయి నేతలు మాత్రమే క్రియాశీలకంగా ఉన్నారని తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని డీజీపీ వివరించారు. ఆర్థిక సహాయం, భూమి కేటాయింపు, జీవనోపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారు సమాజంలో తిరిగి స్థిరపడేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పర్యాటక కేంద్రంగా కర్రిగుట్టకర్రిగుట్టకు అపారమైన పర్యాటక అవకాశాలు ఉన్నాయని సీపీ ఆనంద్ తెలిపారు. పర్యావరణ, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. పామూరు నుంచి చలమాదవ వరకు తారు రోడ్డు పనులు పూర్తయ్యాయని, త్వరలో బీటీ రోడ్డు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రహదారి కనెక్టివిటీ మెరుగుపరచడంతో పాటు విద్యుత్, మొబైల్ నెట్‌వర్క్, ఇతర మౌలిక వసతులను కల్పించి పర్యాటక అభివృద్ధికి అనుకూల వాతావరణం సృష్టించనున్నట్లు చెప్పారు. పామూరు క్యాంపు సమీపంలో నివసిస్తున్న గుత్తి కోయ కుటుంబాలకు డీజీపీ నిత్యావసర సరుకులను పంపిణీ చేసి, ప్రభుత్వం నుంచి నిరంతర సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సీఆర్పీఎఫ్ సేవలకు ప్రశంసలుమావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాల్లో దశాబ్దాలుగా రాష్ట్ర పోలీసులతో కలిసి పనిచేస్తున్న సీఆర్పీఎఫ్ సిబ్బంది సేవలను డీజీపీ సీవీ ఆనంద్ ప్రత్యేకంగా ప్రశంసించారు. కఠినమైన అటవీ ప్రాంతాల్లో 196వ బెటాలియన్ సీఆర్పీఎఫ్ సిబ్బంది నెలల తరబడి కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహిస్తున్నారని, వారి అంకిత భావం, వృత్తి నైపుణ్యం ఈ ప్రాంతంలో శాంతి పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీ సంజయ్ జైన్, ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ కార్తికేయ, ఎస్ఐబీ ఎస్పీ సింధు శర్మ, ములుగు కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ములుగు ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, సీఆర్పీఎఫ్ అధికారులు, రెవెన్యూ, పర్యాటక శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పీఎం ఏక్తా మాల్ టెండర్లలో భారీ కుంభకోణం

టెం డర్లలో కావాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమమైన, అనుమానాస్పద నిబంధనలు పెట్టి, ప్రజా వనరులను తాకట్టు పెట్టి ప్రైవేటు డెవలపర్‌కు విపరీతమైన లబ్ధి చేకూరుస్తున్నారని ఆరోపిస్తూ, ఆ టెండర్‌ను తక్షణమే రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్‌కు కేటీఆర్ ఒక లేఖ రాశారు. ప్రాజెక్టుపై ఎటువంటి తుది నిర్ణయాలు తీసుకోకముందే, ప్రవేట్ సంస్థల జేబుల్లోకి వెళ్లే కేంద్ర నిధుల విడుదలను తక్షణమే నిలిపివేయాలని, మొత్తం వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భూమి విలువ కాకుండా?, ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం దాదాపు రూ.2,059.81 కోట్లు అని, దీనిలో భారీ అక్రమాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాల్పడుతుందని కేటీఆర్ తన లేఖలో వివరించారు. ఈ ప్రాజెక్టు కోసం దీని కోసం సుమారు రూ.202 కోట్ల కేంద్ర సహాయం మంజూరైందని కేటీఆర్ గుర్తుచేశారు. రాయదుర్గ్‌లోని అత్యంత విలువైన 6.30 ఎకరాల స్థలంలో, సుమారు 27 లక్షల చదరపు అడుగుల నిర్మిత ప్రాంతంతో ఈ ప్రాజెక్టును తలపెట్టారని తెలిపారు. ఈ టెండర్‌లో కమర్షియల్ స్థలం కేటాయింపు తీవ్ర అనుమానాలకు తావిస్తోందని కేటీఆర్ ఆక్షేపించారు. ప్రాజెక్టులో ప్రభుత్వానికి దక్కే కనీస వాటా కేవలం 9 లక్షల చదరపు అడుగులు కాగా, ప్రైవేటు డెవలపర్‌కు మాత్రం కనీసం 18 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని కేటాయించారని ఎత్తిచూపారు. అంటే, విలువైన ప్రజా భూమిని, భారీ ప్రజాధనాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ ప్రైవేటు డెవలపర్‌కు ప్రభుత్వం కంటే కనీసం రెట్టింపు స్థలాన్ని కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఎంపిక చేసిన డెవలపర్ కన్సార్టియంలో వంశీరామ్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ లీడ్ మెంబర్‌గా, అపర్ణన్మాహౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామిగా ఉన్నాయని కేటీఆర్ వివరించారు. టెండర్ మూల్యాంకనం ప్రకారం.. ఈ కన్సార్టియం ప్రభుత్వానికి లభించే కనీస వాటా కంటే అదనంగా 18,000 చదరపు అడుగుల గ్రేడ్-ఎ కమర్షియల్ స్థలాన్ని ఇచ్చేందుకు ప్రతిపాదించిందని, దీంతో ప్రభుత్వానికి దక్కే మొత్తం నిర్మిత ప్రాంతం 9.18 లక్షల చదరపు అడుగులకు చేరుతుందని తెలిపారు. అయితే, ప్రైవేటు డెవలపర్‌కు మాత్రం కనీసం 18 లక్షల చదరపు అడుగుల స్థలంతో పాటు, భవిష్యత్తు ప్రణాళికలు ద్వారా వచ్చే అదనపు ప్రాంతాన్ని కూడా పొందే హక్కును కల్పించారని పేర్కొన్నారు. ఖరీదైన ప్రభుత్వ భూమి, కేంద్ర నిధులు మంజూరవుతున్న ప్రాజెక్టులో ప్రైవేటు డెవలపర్‌కు ఇంత భారీ మొత్తంలో కమర్షియల్ హక్కులు ఎందుకు కల్పిస్తున్నారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటాయిస్తున్న ప్రజా వనరులకు తగిన విలువ తెలంగాణ ప్రజలకు దక్కుతోందా లేదా అని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు ఆర్థిక నమూనాపై కూడా కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పథకం కింద పీఎం యూనిటీ మాల్ కోసం మంజూరైన ?200 కోట్ల వడ్డీ లేని రుణాన్ని తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా సదరు డెవలపర్‌కు నిధులు మళ్లించేలా టెండర్ నిబంధనలు రూపొందించారని తెలిపారు. అంతేకాకుండా, ప్రాజెక్ట్ సిద్ధం చేయడం, కన్సల్టెన్సీ, సర్వేలు, అనుమతులు, సైట్ ప్రిపరేషన్ వంటి ప్రాథమిక పనులకు ఇప్పటికే చేసిన ఖర్చును ఈ నిధుల నుంచి సర్దుబాటు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించారని కేటీఆర్ తెలిపారు. ప్రజాధనాన్ని కేటాయించే ముందు ఈ ఆర్థిక నమూనాపై స్వతంత్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందన్నారు. అనుమానాస్పద టెండర్లను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర సహాయాన్ని లేదా 'పీఎం ఏక్తా మాల్' అనే బ్రాండ్ పేరును కవచంగా వాడుకుంటున్నదని కేటీఆర్ హెచ్చరించారు. ఒక ప్రతిష్ఠాత్మకమైన పేరు ఉన్నంత మాత్రాన ఒక అవినీతి ఒప్పందం పారదర్శకంగా మారిపోదని వ్యాఖ్యానించారు. ప్రజా భూమి, ప్రజాధనం, విలువైన కమర్షియల్ హక్కులు ఉన్నచోట పరిపూర్ణమైన పారదర్శకత, స్వతంత్ర విచారణ ఉండితీరాలని స్పష్టం చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన,అవినీతిపై స్వయంగా ప్రధానమంత్రి, పలువురు కేంద్ర మంత్రులు బహిరంగంగా వ్యాఖ్యలు చేసినప్పటికీ, బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదులపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ప్రత్యక్ష చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు, సందేహాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అమృత్ టెండర్ల అక్రమాలు, బొగ్గు కుంభకోణం వంటి అనేక అవినీతి వ్యవహారాలపై ఆధారాలతో సహా సదరు అధికారుల దృష్టికి తీసుకెళ్లి, స్వతంత్ర విచారణలు జరిపించాలని బీఆర్ఎస్ వరుసగా పోరాడుతోందని కేటీఆర్ గుర్తుచేశారు. "తెలంగాణ ప్రజల ఆస్తులను ప్రైవేటు బేరసారాల కోసం వాడుకోలేరు. ప్రజాధనం ప్రైవేటు వ్యక్తుల అక్రమ సంపాదనకు పునాది కాకూడదు" అని ఆయన తేల్చిచెప్పారు. కాబట్టి తక్షణమే నిధుల విడుదలను నిలిపివేసి, ఈ టెండర్‌ను రద్దు చేయాలని, మొత్తం వ్యవహారంపై స్వతంత్ర విచారణకు ఆదేశించాలని సంబంధిత అధికారులను కేటీఆర్ కోరారు. ఆర్థిక అక్రమాలు, అవకతవకలు లేదా ప్రైవేటు సంస్థలకు అక్రమ లబ్ధి చేకూరినట్లు తేలితే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాధనం, ప్రజా ఆస్తుల దుర్వినియోగం చేస్తున్న ప్రతి సందర్భంలోనూ అందుబాటులో ఉన్న ఆధారాలను అధికారుల ముందు ఉంచి, బాధ్యులను చట్టం ముందు నిలబెట్టే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కుంటుపడిన గూడెం అభివృద్ధిని గాడిలో పెట్టింది సిపిఐనే

- క్రమబద్ధీకరణ జీవో 76ను బుట్టదాఖలు చేస్తే ఊరుకోం
- ఇండ్లు, ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ సాధించేవరకు విశ్రమించం
- అర్హులైన ప్రతి పేదకూ ఇండ్లు, సంక్షేమ పథకాలు అందించాలి
- కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి
- పాలకుల ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తాం..నిలదీస్తాం
- కేంద్రం తీరు మార్చుకొని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా
- కొత్తగూడెం పట్టణంలో ఆటా..పాటలతో సాగిన ప్రజాచైతన్య యాత్ర



**కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 10( భద్రాద్రిన్యూస్):** కుంటుపడిన కొత్తగూడెం ప్రాంత అభివృద్ధిని గాడిలో పెట్టింది ఒక్క సిపిఐ మాత్రమేనని, నియోజకవర్గ అభివృద్ధికోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని చేస్తున్న కృషికి ప్రభుత్వం సహరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా స్పష్టం చేశారు. సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఐదో రోజైన సోమవారం కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి కార్మికప్రాంతాల్లో కొనసాగింది. ఆటా–పాటలతో అత్యంత ఉత్సాహంగా సాగిన ఈ



యాత్రలో భాగంగా రైల్వే స్టేషన్ సెంటర్, ఎంజి రోడ్డు, సూర్య పాలస్ రోడ్, సింగరేణి హెడ్డాఫీస్, ఎసిబి నగర్, రామవరం, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, రుద్రంపూర్, గౌతంపూర్, పెనగడప సెంటర్లలో జరిగిన సభల్లో యాత్ర రథసారథి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ప్రసంగించారు. ప్రభుత్వం జారీ చేసిన క్రమబద్ధీకరణ జీవో 76ను బుట్టదాఖలు చేస్తే ఊరుకునేది లేదని, పట్టాల జారీ ప్రక్రియ ఏమైందో పాలకులు సమాధానం చెప్పాలని నిలదీశారు. దశాబ్దాలుగా నివాసముంటున్న రామవరం, సింగరేణి ప్రాంత ప్రజలకు తక్షణమే పొజేషన్ సర్టిఫికెట్లు జారీ యాజమాన్యపు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదకూ ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు తక్షణమే మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించాలని, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషితో సాగుతున్న అభివృద్ధి పనులకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి సహకరించాలని కోరారు. సీఎస్ఆర్ నిధులతో సింగరేణి ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని, కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మాజీ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, సంస్థపై పరోక్షంగా అధ్ధరపడిన కుటుంబాలు నివసిస్తున్న ఇండ్లను యాజమాన్యం కూల్చివేసి నిర్వాసితులను చేసే కుట్రలు చేస్తోందని, ఈ విధానం మార్చుకోవాలని హెచ్చరించారు. కేంద్రప్రభుత్వం కార్మిక, ప్రజా, రైతు, యువజన, విద్యార్థి వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని, జెన్జి ఉద్యమం ద్వారానైనా కేంద్రం వుద్ధి తెచ్చుకోవాలని, తీరు మార్చుకోని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతూ, సామాన్యులపై భారాలు మోపుతున్న పాలకుల ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తామని, రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. చైతన్య యాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, ఎస్ కే ఫహీం, ప్రజాసంఘాల నాయకులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్, ప్రజాప్రతినిధులు బోయిన విజయ్ కుమార్, బండి నర్సింహా, దుర్గయ్య, సుధాకర్, మునిగడప పద్మ, శంకర్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ధనలక్ష్మి, యూసుఫ్, గట్టయ్య, ఖయూమ్, గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంబసత్రం సాగుదారులను సోసపెట్టొద్దు

- పంట రుణాలు, భరోసా రాక అంబసత్రం రైతుల అవస్థలు
- పోడు, అంబసత్రం సాగుదారుల పట్టాల కోసమే మా పోరాటం
- మండల రైతాంగానికి సీతారామ జలాలందించాలి
- కార్పొరేట్ కొమ్ముకాసే బీజేపీ వైఖరి మారేవరకు పోరాడతాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా
- లక్ష్మీదేవిపల్లి మండలంలో సిపిఐ జనచైతన్య యాత్రకు అపూర్వ స్పందన



**లక్ష్మీదేవిపల్లి,ఆగస్టు 10( భద్రాద్రిన్యూస్):** దశాబ్దాలుగా భూములను నమ్ముకుని సాగు చేసుకుంటున్న అంబసత్రం భూముల పేద రైతులకు హక్కు పత్రాలు ఇవ్వకుండా పాలకులు గోసపెట్టడం తగదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కౌన్సిల్ చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఐదో రోజైన సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలో సాగింది. సీతారాంపురం, లాలూ తండా, కోరుకొండ, హేమచంద్రాపురం తదితర గ్రామాల మీదుగా సాగిన యాత్రకు ప్రజలు, రైతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సెంటర్లలో జరిగిన బహిరంగ సభల్లో యాత్ర రథసారథి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ మండల పరిధిలోని 264 సర్వే నంబర్లోని ఐదు వేల ఎకరాల అంబసత్రం భూములను గిరిజన, గిరిజనేతర పేదలు దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. రికార్డుల్లో అనుభవదారులుగా ఉన్నప్పటికీ ఆ భూములపై చట్టబద్ధమైన హక్కులు లేవనే సాకుతో ప్రభుత్వం రైతు భరోసా నిలిపివేసిందని, బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాగుకు పెట్టుబడులు లేక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతూ తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేందుకు అనుమతులు ఎందుకు నిరాకరిస్తున్నారో ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే సాగుదారులకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని, నిర్మితమవుతున్న సీతారామ ఎత్తిపోతల జలాలను లక్ష్మీదేవిపల్లి మండల రైతాంగానికి సాగునీరుగా పారించి భూములను సస్యశ్యామలం చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని కోరారు. మరోవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజాకంటక విధానాలపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ సామాన్యుడిపై భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని, కార్మిక చట్టాలను రద్దు చేసి శ్రమజీవుల పొట్ట కొడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తూ, ప్రజల మధ్య మత విద్వేషాల చిచ్చుపెడుతున్న కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే బీజేపీ వైఖరి మారేవరకు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. టేకులపల్లిలో ఇల్లందు ఎమ్మెల్యే కొరం కనకయ్య యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరి వెంకటేశ్వర్లు మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, కే కే ఫహీం, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్, నిమ్మల రాంబాబు, కాటూరి రాము, జర్పుల ఉపేందర్, రత్నకుమారి, సర్పంచులు ఉపసర్పంచులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మామిళ్లగూడెం నుంచి ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్‌గా అర్వపల్లి అఖిల నాగ రమ్య

- చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో చదువుతూ.. ఉన్నత స్థాయికి ఎదిగిన యువతి
- పిల్లలు పుట్టినప్పుడు కాదు వారు భవిష్యత్తులో అభివృద్ధిలోకి వచ్చినప్పుడే నిజమైన ఆనందం అని నిరూపించిన అర్వపల్లి నగేష్-శ్రీలక్ష్మి

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 10( భద్రాద్రి న్యూస్):** మామిళ్లగూడెం లో నివాసం ఉండే మధ్యతరగతి కుటుంబానికి చెందిన అర్వపల్లి నగేష్- ల కుమార్తె అఖిల నాగరమ్య, చిన్ననాటి నుండే చదువులో ముందుండి,ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పట్టుదలతో, ఉన్నత చదువులు చదివి నేడు దేశంలోనే ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించే స్థాయికి ఎదిగారు. కష్టపడి చదివి, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె విద్యా ప్రస్థానం నిరూపిస్తోంది. ఎన్ని కష్టాలు ఎదురైనా తన కుమార్తె భవిష్యత్తు బాగుండాలని, ఆర్థికంగా ఎన్నో సమస్యలు తలెత్తిన, కుమార్తెను వెన్ను తట్టి ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించారు తద్వారా అఖిల నాగ రమ్య 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మామిళ్లగూడెంలోని మాంటిస్సోరి ప్రైవేట్ స్కూల్‌లో విద్యనభ్యసించారు. అనంతరం ఇంటర్ విద్యను సాహితి జూనియర్ కాలేజీలో పూర్తిచేశారు. ఉన్నత విద్యలో భాగంగా గుంటూరులోని మాస్టర్ మైండ్స్ కాలేజీలో తన చదువును కొనసాగించారు. విద్యార్థి దశ నుంచే పట్టుదల, క్రమశిక్షణతో చదువుతూ తన లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేసిన అఖిల నాగ రమ్య, తాజాగా ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించటం, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, ఆమెను చదివించిన ఉపాధ్యాయుల్లో ఆనందాన్ని నింపింది. "విద్యకు కృషి తోడైతే విజయానికి హద్దులు ఉండవు" అన్నట్లుగా అఖిల నాగ రమ్య సాధించిన ఈ విజయాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఆమె మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, చదివిన పాఠశాల--కళాశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు. **తల్లిదండ్రుల ఆనందం** : కూతురు చిన్ననాటి నుంచి కష్టపడి చదువుకుని ఉన్నత ఉద్యోగాన్ని సాధించడం పట్ల తల్లిదండ్రులు నగేష్, శ్రీలక్ష్మి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అఖిల నాగ రమ్య భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. మామిళ్లగూడెం నుంచి ప్రారంభమైన అఖిల నాగ రమ్య విద్యా ప్రయాణం.. ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ స్థాయికి చేరుకోవడం నేటి యువతకు స్ఫూర్తిదాయకం.




# 36 ఏళ్ల తర్వాత కలిసిన దమ్మపేట జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

*– భోగీం సత్యంకు ఘన సన్మానం.. చిన్ననాటి జ్ఞాపకాలతో సందడి*



**దమ్మపేట, ఆగస్టు 10 (భద్రాద్రి న్యూస్):** దమ్మపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1989–-90 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం స్థానిక వాసవి క్లబ్ భవన్‌లో నిర్వహించారు. పూర్వ విద్యార్థి షేక్ ఖాసిం అధ్యక్షతన జరిగిన. ఈ కార్యక్రమంలో జీసీసీ హమాలీ కార్మికుడు భోగీం సత్యంను, తన ముగ్గురు కుమార్తెలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దినందుకు ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు 36 ఏళ్ల నాటి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. మహిళా పూర్వ విద్యార్థినిలకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో జటా వల్లభుల రాజ్యలక్ష్మి, భానుమతి, ధారా వెంకటేశ్వరరావు, ధారా వెంకట రామారావు, మారం సుబ్బారావు, ఖండవల్లి యుగంధర్, బుర్రి సత్యనారాయణ, ప్రసాదు, ఆంజనేయులు, శ్రీను, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజును కలిసిన డా. కడవెండి వేణుగోపాల్

*– ప్లాస్టిక్ రహిత భారత్, పర్యావరణ పరిరక్షణపై చర్చ*



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 10 ( భద్రాద్రి న్యూస్):** ఖమ్మం ప్రాంతానికి చెందిన ఎకో – క్లబ్ ఎన్విరాన్‌మెంటల్ సొసైటీ వ్యవస్థాపకులు ఉ అధ్యక్షులు డా. కడవెండి వేణుగోపాల్ తన సతీమణి అరుణ కడవెండితో కలిసి గోవా గవర్నర్ పుసపాటి అశోక్ గజపతి రాజును లోక్ భవన్ (రాజ్ భవన్) గోవాలో కలిశారు . దాదాపు ఒక గంట పాటు జరిగిన ఈ సమావేశంలో వివిధ పర్యావరణ సమస్యలపై చర్చించి , పర్యావరణ పరిరక్షణను మరింత బలోపేతం చేయడం , ప్లాస్టిక్ రహిత భారత్ సాధనను ప్రోత్సహించడంపై తన దృష్టికోణాన్ని గవర్నర్‌కు వివరించారు . ఎకో – క్లబ్ ఎన్విరాన్‌మెంటల్ సొసైటీ చేపడుతున్న కార్యక్రమాల గురించి ఆయన వివరించారు . ప్రజల్లో పర్యావరణ అవగాహన కార్యక్రమాలు , ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు ప్రచారాలు , పర్యావరణ విద్య , విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు , వాతావరణ మార్పులపై అవగాహన , సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహితమైన ప్రత్యామ్నాయాల వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను వివరించారు . అలాగే పర్యావరణ కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు , పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం నుంచి మద్దతు , ప్రోత్సాహం కల్పించాలని కోరుతూ డా. కడవెండి వేణుగోపాల్ గవర్నర్‌కు రిప్రెసెంటేషన్ (పత్రాన్ని) సమర్పించారు . ఈ సమావేశంలో ముఖ్యమైన ఘట్టంగా గవర్నర్ పుసపాటి అశోక్ గజపతి రాజు "ప్లాస్టిక్ రహిత భారత్" బ్యానర్‌ను ఆవిష్కరించారు . ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టేందుకు సమిష్టి చర్యలు అవసరమని , భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందనే సందేశాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబించింది . ఈ సందర్భంగా డా. కడవెండి వేణుగోపాల్ మరియు శ్రీమతి అరుణ కడవెండి గవర్నర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు . పర్యావరణ బాధ్యత , సుస్థిర అభివృద్ధి , ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు , పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలపై జరిగిన ఈ సమావేశం ఫలవంతంగా మరియు ప్రోత్సాహకరంగా సాగింది . ప్లాస్టిక్ రహిత భారత్ కార్యక్రమానికి గవర్నర్ అందించిన ప్రోత్సాహానికి డా. కడవెండి వేణుగోపాల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .

# ఆషాడ మాస గోరింటాకు పండగ వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 10 (భద్రాద్రి న్యూస్):** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో ఆషాఢమాసమును పురస్కరించుకొని గోరింటాకు పండుగ వేడుకలు నిర్వహించనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆచారాలలో భాగంగా ఆషాఢమాసమును పురస్కరించుకొని గోరింటాకు పండుగ నిర్వహించిన మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ను కొనియాడారు అదే విధంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి మహిళ కాంగ్రెస్ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ తెలుగు సంస్కృతిలో గోరింటాకు పండుగ ప్రత్యేకమైన మరియు అందమైన ఆచారం అని,ముఖ్యంగా ఆషాఢమాసంలో మహిళలు చేతులకు,కాళ్ళకు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని, ఇది కేవలం అలంకారమే కాకుండా ఆరోగ్యం మరియు సాంప్రదాయానికి ప్రతీక అని,గోరింటాకు పండుగ మన బాంధవ్యాలను కలుపుతుందని, ఈ పండుగ మన పూర్వీకులు అందించిన అందమైన, ఆనందకరమైన సాంస్కృతిక సంపద అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సతీమణి లలిత, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సతీమణి ఇందుమతి, మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల, పాకాలపాటి విజయ, కన్నం వైష్ణవి,రుద్రగాని శ్రీదేవి,కరుణ, గజ్జల లక్ష్మీ,దామా స్వరూప ,మందపల్లి నాగమణి,ఊరుకొండ చంద్రిక,కొత్తపల్లి పుష్ప,బలుసు లక్ష్మీ, రేఖా భార్గవి,మంగ, సుగుణ, సుగుణ,తదితర నాయకులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైలు భరోసా




**చంద్రుగొండ భద్రాద్రి న్యూస్:** క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు ,వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు పోరాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఐలూరి రామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైలు బోరో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుంచి బస్టాండ్ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు రైతులు, కూలీలు ,కార్మికులు ర్యాలీ నిర్వహించారు. రాస్తారోకో చేపట్టారు. పోలీసుల రాకతో ఆందోళన విరమించారు .ఈ సందర్భంగా జరిగిన సభలో రామిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల వేయం పై 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం ఉత్పత్తి ధర ను తగ్గించడం వల్ల గిట్టుబాటు ధర రావటం లేదని కనీస మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంట్లు ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ నిరంకుశమైన లేబర్ కోడులను రద్దు చేయాలని ఆరుసార్లు సమ్మెలు, అనేకసార్లు ఉద్యమ పోరాటాలు నిర్వహించిన బరితెగించి కార్పొరేట్ కంపెనీల కాపాడానికే ఉదారవాద ఆర్థిక విధానాల అమలకు పాల్పడుతుందన్నారు.దేశ సంపదను పెంచడానికి రెండు ప్రధాన ఉత్పత్తి రంగాల్లో ఆరుగాలం శ్రమిస్తున్న రైతుల ,కార్మికుల ,వ్యవసాయ కార్మికుల కాపాడుకోవడానికి పంటల మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని అన్నారు.

# అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి మండలాల్లో పశువుల అక్రమ రవాణా భగ్నం..

**- నలుగురు అరెస్ట్, రెండు మినీ వ్యాన్లు సీజ్!**

**- ఎటువంటి అనుమతులు లేకుండా హైదరాబాద్ కబేలాలకు తరలింపు**
**- తనిఖీల్లో వాహనాలను పట్టుకున్న అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయసింహారెడ్డి**
**- స్వాధీనం చేసుకున్న ఆరు పశువులు పాల్వంచ గోశాలకు తరలింపు**



**అన్నపురెడ్డిపల్లి ,(భద్రాద్రి న్యూస్) ఆగస్టు :10 :** అన్నపురెడ్డిపల్లి ,ములకలపల్లి మండలాల పరిధిలో జరుగుతున్న పశువుల అక్రమ రవాణా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా హైదరాబాద్‌లోని కబేలాల నిర్వాహకులకు విక్రయించేందుకు తరలిస్తున్న ఆరు పశువులను పోలీసులు స్వాధీనం చేసుకుని, నలుగురు నిందితులను అరెస్టు చేశారు.

**పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం:**



అన్నపురెడ్డిపల్లి , ములకలపల్లి మండలాలలోని పలు గ్రామాల్లో తక్కువ ధరకు పశువులను కొనుగోలు చేసిన ముఠా సభ్యులు, వాటిని సూర్యాపేటలోని పశువుల సంత ద్వారా హైదరాబాద్‌లోని కబేలాల నిర్వాహకులకు విక్రయించేందుకు ప్లాన్ చేశారు.

?ఈ క్రమంలోనే 10 వ తేదీన ఉదయం ఎటువంటి అనుమతులు లేకుండా రెండు మినీ వ్యాన్లలో ఆరు పశువులను అక్రమంగా తరలిస్తుండగా.. విశ్వసనీయ సమాచారం మేరకు అన్నపురెడ్డిపల్లి పోలీసులు అప్రమత్తమయ్యారు. వాహనాల తనిఖీలు చేపట్టి, పశువులను తరలిస్తున్న రెండు మినీ వ్యాన్లను సీజ్ చేశారు.

?ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆరు పశువులను క్షేమంగా పాల్వంచలోని గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అన్నపురెడ్డిపల్లి ఎస్.ఐ విజయసింహారెడ్డి ,పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు పోలీస్ అధికారుల సమావేశం

**- శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా అధికారుల సమన్వయ సమావేశం**



**మధిర ఆర్సీ (భద్రాద్రి న్యూస్):** ఖమ్మం జిల్లా సి. పి సునీల్ దత్ ఆదేశాల మేరకు సోమవారం మధిర పట్టణ పోలీస్ స్టేషన్ లో తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల పోలీస్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా మరియు జూదం/గేమింగ్ కార్యకలాపాల అరికట్టేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా పోలీసు అధికారులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా పోలీసు అధికారులు పాల్గొని, ఇరు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఎదురవుతున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా ఇసుక అక్రమ రవాణా, దొంగతనాలు, జూదం మరియు అక్రమ గేమింగ్ కార్యకలాపాలు, నేరస్తుల కదలికలు, అంతర్రాష్ట్ర నేరాలకు సంబంధించిన కేసులు తదితర అంశాలపై ఇరు రాష్ట్రాల పోలీసులు పరస్పరం సమాచారాన్ని పంచుకోవాలని నిర్ణయించారు.సరిహద్దు ప్రాంతాల్లో నేరాలకు పాల్పడే వ్యక్తులు, గతంలో నేరాలకు సంబంధించిన వ్యక్తులు, దొంగతనాలకు పాల్పడే నేరస్తులు, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులు మరియు జూదం/గేమింగ్ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారాన్ని పరస్పరం షేర్ చేసుకుంటూ, సమన్వయంతో నిఘా మరియు తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు.సరిహద్దు ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, నేరాలను నియంత్రిస్తూ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఇరు రాష్ట్రాల పోలీసులు నిరంతరం పరస్పర సమాచార మార్పిడి చేసుకుంటూ సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.ఈ సమావేశంలో వైరా ఏ సి పి సారంగపాణి మైలవరం ఏ సి పి రామచంద్ర రావు, మధిర రూరల్ సీఐ డి.మధు, తిరువూరు సీఐ కే.గిరి బాబు, మధిర టౌన్ ఇన్‌స్పెక్టర్ దోమల రమేష్, వైరా సీఐ వైవీ ప్రసాద్, వైరా సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్ఐలు మరియు మైలవరం సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

# 36 ఏళ్ల తర్వాత కలిసిన దమ్మపేట జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

**- భోగిం సత్యంకు ఘన సన్మానం.. చిన్ననాటి జ్ఞాపకాలతో సందడి**



**దమ్మపేట, ఆగస్టు 10 (భద్రాద్రి న్యూస్):** దమ్మపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1989--90 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం స్థానిక వాసవి క్లబ్ భవన్‌లో నిర్వహించారు. పూర్వ విద్యార్థి షేక్ ఖాసిం అధ్యక్షతన జరిగిన. ఈ కార్యక్రమంలో జీసీసీ హమాలీ కార్మికుడు భోగిం సత్యంను, తన ముగ్గురు కుమార్తెలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దినందుకు ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు 36 ఏళ్ల నాటి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. మహిళా పూర్వ విద్యార్థినిలకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో జటా వల్లభుల రాజ్యలక్ష్మి, భానుమతి, ధారా వెంకటేశ్వరరావు, ధారా వెంకట రామారావు, మారం సుబ్బారావు, ఖండవల్లి యుగంధర్, బుర్రి సత్యనారాయణ, ప్రసాదు, ఆంజనేయులు, శ్రీను, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వినోదాన్ని పంచుతున్న బటర్ఫ్లై ఎగ్జిబిషన్

**- ఆగస్టు 15 నుంచి పాఠశాల విద్యార్థులకు ఎంట్రీ ఉచితం.**









**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 10 (భద్రాద్రి న్యూస్) :** ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న బటర్ఫ్లై ఎస్ కె ట్రేడ్ ఎగ్జిబిషన్ అందరినీ విశేషంగా ఆకట్టుకుంటున్నది. డిజిటల్ లైట్ల వెలుగులతో బటర్ఫ్లై ముఖద్వారం కనువిందు చేస్తుంది. ఈ ఎగ్జిబిషన్లో అతిపెద్ద రంగులరాట్నం, కొలంబస్ పడవ, టొరెంట్, మ్యూజికల్ డాన్స్ లతో పాటు చిన్నారుల కోసం స్కూటర్, హార్స్ రైడింగ్, కార్ రేసింగ్ తదితర వినోద పరికరాలు అందరిని అలరిస్తున్నాయి. ప్రతిరోజు సాయంత్రం వేళలో నగర ప్రజలకు ,పరిసర గ్రామాల ప్రజలకు ఆహ్లాదాన్ని, వినోదాన్ని ఈ ఎగ్జిబిషన్ విశేషంగా ఆకట్టుకుంటున్నది. ఈ ఎగ్జిబిషన్ ఈనెల 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఎగ్జిబిషన్ నిర్వాకులు గరిమెళ్ళ జానకిరామయ్య తెలియజేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ రోజు నుంచి పాఠశాల విద్యార్థులందరికీ ఎగ్జిబిషన్ ఎంట్రీ ఉచితంగా అందిస్తున్నట్లు ఈ అవకాశాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వినియోగించుకోవాలని గరిమెళ్ళ జానకి రామయ్య కోరారు. ఈ ఎగ్జిబిషన్లో పలు రాష్ట్రాలకు చెందిన కళాకారులచే దుకాణాలు , పలు రాష్ట్రాల తినుబండారాలతో స్టాల్స్ ఉంటాయని తెలిపారు.

# విజయవంతంగా “జైలు బరో” సిపిఎం నాయకులు అరెస్ట్

**మధిర ,ఆగస్టు 10 (భద్రాద్రి న్యూస్) :** మధిర పట్టణంలో ఈరోజు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం మరియు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జైలు బరో కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మరియు నాయకులు శీలం నరసింహారావు మందా సైదులు పాపినేని రామ నరసయ్య పడకంటి మురళి మరియు ఇతర నాయకులు పాల్గొని అరెస్టు కావడం జరిగింది. మొదట సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నాయకులు స్థానిక ఎండిఓ కార్యాలయం ఎదుట సమావేశం నిర్వహించి పెద్ద సంఖ్యలో హమాలి వర్కర్లు ఆశ వర్కర్లు మధ్యాహ్న భోజన వర్కర్లు అంగన్వాడి టీచర్ మరియు వర్కర్లు ఆర్డబ్ల్యూఎస్ వర్కర్లు ఇంకా ఇతర స్కీం వర్కర్లు, వ్యవసాయ కార్మికులు రైతులు పాల్గొని తమ డిమాండ్లు సాధన కోసం నినాదాలు చేశారు అనంతరం భగత్ సింగ్ విగ్రహం వద్ద బ్రిడ్జి నుండి రాకపోకలను రాస్తారోకో నిర్వహించి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక వ్యవసాయ కార్మికులకు వ్యతిరేక చట్టాలను చేస్తూ సాధారణ ప్రజలను మరింత పేదలుగా మార్చే కుట్ర చేస్తుందని వారి హక్కులను కాల రాస్తుందని దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా ఈరోజు ప్రజాసంఘాలుదేశవ్యాప్తంగా ఈరోజు ప్రజాసంఘాలు ఇచ్చినపిలుపులోభాగంగా పెద్దఎత్తునఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రానున్నరానున్న కాలంలో ప్రజలసమస్యల పరిష్కారంకోసం మరిన్ని రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరిన్ని పోరాటాలకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పోలీసుల అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంద సైదులు వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య సిఐటియు పట్టణ కన్వీనర్ పడకంటి మురళి రైతు సంఘం మండల కార్యదర్శి మందడపు ఉపేంద్ర రావు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అంగడాల అమరయ్య షేక్ ఉద్దండు సాహెబ్ నాయకులు తేలపోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. వివిధ ప్రజాసంఘాల నాయకులను కార్యకర్తలను ఈ సందర్భంగా పోలీసులు అరెస్టు చేసి



# పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచి పాలన సాగిస్తే ప్రజ స్వామ్యం సహించదు

**- దేశంలో అవినీతి నల్లదానాన్ని వెలిగి తీయాలి**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు**
**- పలు గ్రామాల్లో కొనసాగిన సిపిఐ జన చైతన్య యాత్ర**
**- రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**





**కామేపల్లి,ఆగస్ట్ 10 (భద్రాద్రి న్యూస్):** దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయి పాలను కొనసాగిస్తే ప్రజలు సహించరని తిరుగుబాటు చేస్తారని సిపిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి దండి సురేష్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్ర సోమవారం మండలంలోని ఊట్కూర్, కామేపల్లి,తాళ్ల గూడెం,కొత్త లింగాల, పండితాపురం గ్రామాల్లో కొనసాగింది.ఈ యాత్ర సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన బహిరంగ సభల్లో కొత్త లింగాలలో జరిగిన విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మోసపూరిత అబద్దాలతో అధికారంలోకి వచ్చి 12 ఏళ్లు పూర్తి కావస్తుందని కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ధనికుల వద్ద ఉన్న నల్ల ధనాన్ని వెలికి తీసి మహిళల ఖాతాల్లో వేస్తామని ఇచ్చిన హామీలు నీటి మీద రాతలు గా మిగిలాయని ఆరోపించారు. దేశంలో దొడ్డిదారిన తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలు అమలు చేయడానికి కేంద్ర పాలకులు ప్రయత్నిస్తే రైతులు అన్ని పార్టీలు అడ్డుకున్నాయని తెలిపారు.ఇప్పటికే దేశ సంపదను అదాని,అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్ట పెట్టానికి విశ్వ ప్రయత్నం చేస్తూ ప్రజాస్వాన్ని ఖూని చేస్తున్నారని ఆరోపించారు. దీంతో దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను తక్షణమే అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అంగన్వాడి టీచర్లకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి రాష్ట్ర ప్రభుత్వం తమ ఆధీనంలో తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగావ అవకాశం కల్పించి రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వారికి సమాన పనికి సమాన వేతనం అందించి ఆదుకోవాలని.సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కు అంగన్వాడీ టీచర్లు సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని అందించడం జరిగింది . ఈ విషయంపై అసెంబ్లీలో కొత్తగూడెం నియోజవర్గం ఎమ్మెల్యే కోనేని సాంబశివరావు చర్చించాలని వారు విజ్ఞప్తి చేశారు కనీస వేతనము 45 వేల రూపాయలు అంగన్వాడి టీచర్లకు ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలన తీరుగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగితే వారికి పట్టిన గతే ఈ పాలకులకు పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు,జిల్లా సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, ఏపూరి లతాదేవి, జిల్లా నాయకులు పోటు కళావతి, సింగు నరసింహారావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, యంగల ఆనందరావు,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, తాటి నిర్మల,సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, మండల నాయకులు సతకోటి సత్యనారాయణ, పుచ్చకాయల శ్రీను. బండి శ్రీను, అంబడిపూడి జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు చేసినా స్పందనేది?

**- కారేపల్లిలో మద్యం ధరలకు రెక్కలు.. సిండికేట్‌పై ఆరోపణలు**



**కారేపల్లి, ఆగస్టు 10 (భద్రాద్రి న్యూస్--రాములు):** కారేపల్లి మండలంలో మద్యం విక్రయాలపై సిండికేట్ ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణీత ధరలకు మద్యం విక్రయించాల్సి ఉండగా, ఒక్కో బాటిల్‌పై సుమారు రూ.15 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే మద్యం బెల్ట్ షాపులకు చేరిన తర్వాత వినియోగదారుల నుంచి ఒక్కో క్వార్టర్‌పై రూ.25 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**అబ్కారీ ఎస్సైకి ఫిర్యాదు.. అయినా చర్యలేవీ?**

కారేపల్లి మండలంలో మద్యం విక్రయాల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అధిక ధరల వసూళ్లపై సింగరేణి మండల అబ్కారీ ఎస్సైకి ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయినప్పటికీ ఇప్పటివరకు సంబంధిత అధికారులు స్పందించకపోవడం, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించకపోవడంపై పలువురు ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదు అందిన తర్వాత అధికారులు వాస్తవాలను పరిశీలించారా? తనిఖీలు నిర్వహించారా? అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు తేలితే ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదుపై అధికారులు తీసుకున్న చర్యలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

**బెల్ట్ షాపులకు ఆటోల ద్వారా సరఫరా?**

మండలంలోని పలు ప్రాంతాల్లో ఆటోల ద్వారా మద్యం బెల్ట్ షాపులకు తరలిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అనుమతులు లేని ప్రాంతాల్లో మద్యం విక్రయాలపై నిఘా పెట్టాల్సిన అబ్కారీ అధికారులు, బెల్ట్ షాపులకు మద్యం ఎలా చేరుతోంది అనే అంశంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. మద్యం సరఫరా నుంచి విక్రయాల వరకు ఒక వ్యవస్థీకృత విధానం కొనసాగుతోందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిర్ణీత ధరల కంటే అదనంగా వసూలు చేస్తుండటంతో మద్యం కొనుగోలు చేసే సామాన్యులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రూ.15.. రూ.25 అదనపు వసూళ్లపై స్పష్టత ఏదీ?**

ఒక్కో బాటిల్‌పై రూ.15 వరకు, బెల్ట్ షాపుల్లో ఒక్కో క్వార్టర్‌పై రూ.25 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు నిజమైతే ఈ అదనపు మొత్తం ఎక్కడికి వెళ్తోంది? దీనివెనుక ఎవరి పాత్ర ఉంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మద్యం ధరల్లో పారదర్శకతపై అబ్కారీ శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల స్పందన కోసం ఎదురుచూపులు**

అధిక ధరల వసూళ్లపై ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంపై స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఆరోపణల్లో వాస్తవం లేదంటే అధికారులు అధికారికంగా స్పష్టం చేయాలని, ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కారేపల్లి మండలంలో మద్యం ధరలపై వస్తున్న ఆరోపణలు, బెల్ట్ షాపులకు సరఫరా, అధిక ధరల వసూళ్లపై అబ్కారీ ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉవ్వెత్తున జైల్ భరో.. స్తంభించిన ట్రాఫిక్





- సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో
- కేంద్రం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ చట్టా లను వెంటనే రద్దు చేయాలి
- క్విట్ ఇండియా స్ఫూర్తితో ఉద్యమిస్తాం :
- కార్మిక సంఘాల నాయకులు వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ
- సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శీను నాయక్

**కామేపల్లి,ఆగస్టు10 (భద్రాద్రి న్యూస్):-** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక, రైతు వ్యతిరేక 4 లేబర్ కోడ్ చట్టా లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో కామేపల్లిలో చేపట్టిన 'జైల్ భరో', రాస్తారోకో కార్యక్రమాలు విజయవంతం చేస్తూ.తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగింది.క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నిర్వహించిన.ఈ నిరసన ప్రదర్శనలో అన్ని రంగాల కార్మికులు,రైతులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో రహదారిపై ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ సందర్భంగా రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ, సిఐటియు మండల కన్వీనర్ శీను నాయక్ మాట్లాడుతూ.. దేశంలో కార్మికుల హక్కులను కాపాడేందుకు దశాబ్దాలుగా ఉన్న 29 చట్టాలను మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసిందని మండిపడ్డారు.వాటి స్థానంలో బడా కంపెనీల ఆదాని అంబానీ యజమానులకు కొమ్ముకాసే 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి, కార్మికులను, కర్షకులను, రైతులను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తూ కార్పొరేట్ శక్తులకు సహకారం చేస్తోందని విమర్శించారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల ప్రెసిడెంట్, సెక్రటరీలు కొర్ర లీల, హట్కర్ బుజ్జి, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు పాపారాణి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య,రైతు సంఘం నాయకులు అంబటి శ్రీనివాస్ రెడ్డి,బిల్డింగ్ వర్కర్స్ మండల నాయకులు కొత్తపల్లి ఉపేందర్,భూక్య రమణ,రైతు సంఘం మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ కార్మిక సంఘ నాయకులు కార్యకర్తలు మహిళలు అనుబంధ సంఘాల విద్యార్థులు అంగన్వాడి టీచర్లు ఆయలు ఆశా కార్యకర్తలు ఉపాధి హామీ గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు. హమాలి వర్కర్స్ లు ఆటో డ్రైవర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- జైల్‌భరో కార్యక్రమానికి డీవైఎఫ్ఐ మద్దతు

**కారేపల్లి, ఆగస్టు 10(భద్రాద్రి న్యూస్ రాములు ):** కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కారేపల్లిలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన జైల్‌భరో కార్యక్రమానికి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) సింగరేణి మండల కమిటీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ సింగరేణి మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడిదారులకు అనుకూలంగా విధానాలను రూపొందిస్తూ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత ప్రయోజనాలను దెబ్బతీస్తోందని విమర్శించారు. కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలను బలహీనపరుస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడం ద్వారా కార్మికుల హక్కులకు భంగం కలిగించే పరిస్థితి ఏర్పడుతోందని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం తీసుకుంటున్న చర్యలు కూలీల ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కేంద్రం పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంలో నిర్లక్ష్యం వహించడం అన్యాయమని పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో తీసుకొస్తున్న మార్పులు పేదలు, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ప్రభావం చూపి భవిష్యత్‌లో సామాన్య ప్రజలపై అదనపు భారాలు మోపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు యువతకు తగిన స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగ సమస్యను పెంచుతున్నారని విమర్శించారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత ప్రయోజనాలకు విరుద్ధంగా అమలవుతున్న విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆదేర్ల వినయ్‌కుమార్ పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో గాదె నరేష్, చిలుముల భరత్, కాకాటి పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో కదం తొక్కిన కార్మికులు



- నేతల అరెస్టులతో ఉద్రిక్తత.. పోలీస్‌స్టేషన్‌లోనూ కొనసాగిన నిరసన

**కారేపల్లి, ఆగస్టు 10(భద్రాద్రి న్యూస్ రాములు ):** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన జైల్‌భరో కార్యక్రమం కారేపల్లిలో విజయవంతమైంది. సీపీఐ(ఎం) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు భారీగా తరలివచ్చి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో, మానవహారం చేపట్టారు.రాస్తారోకోతో ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేసేందుకు చర్యలు చేపట్టారు. కారేపల్లి ఎస్సై బైరు గోపీ ఆధ్వర్యంలో పోలీసులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావును అదుపులోకి తీసుకుని పోలీసు వాహనంలో స్టేషన్‌కు తరలిస్తుండగా కార్మికులు వాహనానికి అడ్డుగా నిలిచారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.అనంతరం కొండబోయిన నాగేశ్వరరావును పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు, మిగిలిన నాయకులను కూడా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అయితే పోలీస్‌స్టేషన్‌లోనూ కార్మిక సంఘాల నాయకులు తమ నిరసనను కొనసాగించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కే. నరేంద్ర మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పేదలు, కార్మికులు, రైతుల పట్ల కక్షపూరిత విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. పేదలకు పని కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.పేదలకు నిత్యావసర వస్తువులు అందించే ప్రజా పంపిణీ వ్యవస్థను బలహీనపరుస్తున్నారని, నిరుపేదలకు 35 కిలోల బియ్యం అందించే ఏఏవై కార్డులపై బియ్యం కోత విధించడం సరికాదన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం ద్వారా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మికుల హక్కులను హరించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. పని గంటలను పెంచి 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని చూస్తున్నారని, దీనికి బదులుగా పని భారాన్ని తగ్గించి కనీస వేతన చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ, విద్యుత్ రంగాల్లో కేంద్రం తీసుకువస్తున్న విధానాలతో చిన్న, సన్నకారు రైతుల పరిస్థితి మరింత ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, కారేపల్లిలో జరిగిన జైల్‌భరో కార్యక్రమం ద్వారా అది మరోసారి స్పష్టమైందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కేశగాని ఉపేందర్, యనమనగండ్ల రవి, పాసిని నాగేశ్వరరావు, ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు సురభాక ధనమ్మ, కొండబోయిన ఉమావతి, సీఐటీయూ నాయకులు ముక్క సీతారాములు, అజ్మీర శోభన్, సోమందుల నాగమణి, ఎల్లబోయిన రాధ, గుర్రం వెంకటేశ్వర్లు, కేలోత్ రవి, శనగ రాంబాబు, ఆదెర్ల వినయ్, రేగళ్ల మంగయ్య, కరపటి సీతారాములు, కొండల్‌రావు, ఇస్మాయిల్, కళ్యాణి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు మార్పు అనివార్యం

- రాముడి నిధులకే టోకరా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై సీపీఐ జనచైతన్య యాత్రలో దండి సురేష్ ధ్వజం

**కారేపల్లి, ఆగస్టు 10 (భద్రాద్రి న్యూస్--రాములు):** దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని, ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజకీయ మార్పు అత్యవసరమని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్ర సోమవారం కారేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగింది. మాదారం, కారేపల్లి, కారేపల్లి క్రాస్‌రోడ్‌లో నిర్వహించిన సభల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. హామీల అమలుకు బదులుగా ప్రజలపై భారాలు మోపుతూ వారి జీవన పరిస్థితులను మరింత ఇబ్బందికరంగా మార్చిందన్నారు.

**రైతుల పరిస్థితి మరింత దిగజారింది**

రైతాంగం ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎరువులు, పురుగు మందుల ధరలు పెరగడంతో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టబడుతోందన్నారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం, రైతుల రుణాల విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇది కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు, రైతుల పట్ల వివక్షకు నిదర్శనమని అన్నారు.

**రాముడి పేరు చెప్పి.. నిధులకే టోకరా**

అయోధ్య రామాలయానికి సంబంధించిన నిధుల దుర్వినియోగంపై కూడా దండి సురేష్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రామనామాన్ని జపిస్తూ రాముడి ఆలయ నిధులకే టోకరా వేసిన ఘటనలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ చేస్తోందన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వంపైనా విమర్శలు**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఉచిత బస్సు, సన్నబియ్యం వంటి కొన్ని హామీలు మినహా మిగిలిన హామీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదని సురేష్ విమర్శించారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో విజయం సాధించలేదని, అనేక మంది రైతులకు రుణమాఫీ అందలేదని ఆరోపించారు. రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఎరువులను బహిరంగ మార్కెట్‌లో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనం కొరవడిందని, సామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి తమ సమస్యలు చెప్పుకునే పరిస్థితి లేకుండా పోతోందని విమర్శించారు.

**హామీలు అమలు చేయకపోతే పోరాటాలు**

చారిత్రక పోరాటాల ద్వారా ప్రజల హక్కులు, సంక్షేమ పథకాలను సాధించిన ఘనత సీపీఐకి ఉందని దండి సురేష్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాలు స్పందించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు చేపడతామని, ప్రజాగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యాత్రబాబు, ఏపూరి లత, జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర్ రామ్మూర్తి, రావి శివరామకృష్ణ, పోటు కళావతి, సీహెచ్ సీతామహాలక్ష్మి, యంగళ ఆనందరావు, జిల్లా నాయకులు శ్రావణ్, తాటి నిర్మల, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, తాతా వెంకటేశ్వర్లు, వీరు నాయక్, ఉంగరాల సుధాకర్‌రావు, చెన్నంశెట్టి భూసయ్య, దల్‌సింగ్, పుచ్చకాయల శ్రీను, బట్టు సంగయ్య, బొమ్మల కృష్ణ, రాయల రామారావు, అమ్మర్‌జానీ తదితరులు పాల్గొన్నారు. మాదారం మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు జనచైతన్య యాత్రకు సంఘీభావం తెలిపారు.





# రైతన్నల క్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- రైతన్నల సంక్షేమం కోసం నాగార్జునసాగర్ లో మహా వరుణ యాగం
- మహా వరుణ్యాగంలో పాల్గొన్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రామదాస్ నాయక్





**వైరా, ఆగస్టు 10,( భద్రాద్రి న్యూస్) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, వైరా నియోజకవర్గంలో ప్రతి ప్రాజెక్టు, చెరువు, కుంట నుండి రైతులకు సాగునీరు పుష్కలంగా అందించాలని పంటలు సమృద్ధిగా పండాలని, రైతన్నల కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లి విరియాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న వరుణ మహా యాగం సందర్భంగా సోమవారం వరుణ దేవుడిని ప్రార్థిస్తున్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతన్న సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, ప్రకృతి కరుణించి తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రతి ప్రాజెక్టు, చెరువు, కుంట నిండాలని, ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుంది, చేపట్టింది, రైతన్నలు ఆనందంగా ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతన్నలు సుభిక్షంగా ఉండాలి అని, రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు

# రాధా రంగా మిత్ర మండలి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా పేరుపల్లి వాసి

- షేక్ షరీఫ్ పాషా (షరీఫ్ రంగా)కు కీలక బాధ్యతలు



**కారేపల్లి, ఆగస్టు 10(భద్రాద్రి న్యూస్ రాములు ):** సింగరేణి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన షేక్ షరీఫ్ పాషా (షరీఫ్ రంగా) రాధా రంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఆంధ్ర--తెలంగాణ రాధా రంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు.రాధా రంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లపాలెం బుజ్జి, షరీఫ్ రంగాకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వంగవీటి వారసులు, వంగవీటి శాంతన్ కుమార్ తనయుడు వంగవీటి జూనియర్ మోహన రంగా, షరీఫ్ రంగాను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా షరీఫ్ రంగా మాట్లాడుతూ తనను ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమించిన ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లపాలెం బుజ్జి, ట్రస్ట్ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పదవికి అన్ని విధాలా న్యాయం చేస్తానని పేర్కొన్నారు. ట్రస్ట్ నియమ నిబంధనలకు కట్టుబడి కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తానని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ట్రస్ట్ కార్యక్రమాలను ఖమ్మం జిల్లాలో విస్తృతంగా ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని షరీఫ్ రంగా అన్నారు.సింగరేణి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన షరీఫ్ రంగా ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడంపై గ్రామస్థులు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# చెత్తకుప్పల మధ్య చీమలపాడు!

- పారిశుధ్య పనులు పడకేశాయా..?
- పట్టించుకోని పంచాయతీ తీరుపై గ్రామస్తుల ఆగ్రహం








**సింగరేణి, ఆగస్టు 10 (భద్రాద్రి న్యూస్--రాములు):** సింగరేణి మండలం చీమలపాడు గ్రామపంచాయతీలో పారిశుధ్య పరిస్థితులు అధ్వానంగా మారుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో చెత్తచెదారం పేరుకుపోయి చెత్తకుప్పలుగా మారడంతో పరిసరాలు అపరిశుభ్రంగా తయారయ్యాయని ఆరోపిస్తున్నారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సి ఉన్నప్పటికీ సంబంధిత సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. చెత్తకుప్పల నుంచి దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు, ఈగలు పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న పారిశుధ్య సమస్యపై అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టి పేరుకుపోయిన చెత్తను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి చీమలపాడులో పారిశుధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతిరోజూ చెత్త తొలగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం

- ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆదూరి ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక



**కామేపల్లి,ఆగస్టు10 (భద్రాద్రిన్యూస్):** ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన ఆదూరి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం నగరంలోని సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల నిర్మాణ సన్నాహక సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.ఈ విషయాన్ని పిపిఎల్ రాష్ట్ర రిసోర్స్ పర్సన్,ఖమ్మం జోన్ ఇంచార్జ్ ఐనాల పరశురాములు వెల్లడించారు. ఈ సందర్భంగా నూతన ప్రధాన కార్యదర్శి ఆదూరి ప్రసాద్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఫౌండర్ చైర్మన్ మచ్చ నర్సయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఈదుల రామాంజనేయులు, నాయకులు డాక్టర్ పి.సి. వీరస్వామి, ఐనాల పరశురాములకు ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేస్తూ, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి,వారి ఉజ్వల భవిష్యత్తు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వారు పేర్కొన్నారు